మీ వార్త మాకు పంపండి: 92949 92992

20.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 65

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 04





## సంజయ్‌ని కలిసిన సునీల్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్: కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కరీంనగర్ మేయర్ సునీల్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. బండి సంజయ్‌కి శాలువా కప్పి సన్మానించారు. సంజయ్‌కి కేంద్ర మంత్రి దక్కడం ఆనందంగా ఉందని మేయర్ సునీల్ రావు అన్నారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ నిధులు తీసుకురావడంలో బండి సంజయ్ కృషి చేశారని చెప్పారు. స్మార్ట్ సిటీ పనుల పూర్తిలో సంజయ్ సహకారం మరువలేనిదని కొనియాడారు.

# సీఎంఆర్ దందా

- పట్టించుకోని సివిల్ సప్లయిస్, రెవెన్యూ శాఖల అధికారులు
- ఉమ్మడి జిల్లాలో పేట్రేగిపోతున్న మిల్లర్ల ఆగడాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పెడుతూ మోసం
- రాష్ట్రాల సరిహద్దులు దాటిస్తూ.. కోట్లు సంపాదిస్తూ..
- రైళ్ల ద్వారా వ్యాగన్లలో తరలుతున్న బియ్యం

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)

రైతుల నుంచి పౌరసరఫరాలశాఖ కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అందించానల్సిన బియ్యంతో రైస్ మిల్లర్లు అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అండదండలతో ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం అప్పజెప్పకుండా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్ల సంఘం తరపున ఇదంతా కొనసాగుతున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. అందుకే.. ప్రభుత్వానికి అప్పజెప్పకుండా తమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. వీరికి సివిల్ సప్లయ్ అధికారులు సైతం సహకరిస్తున్నట్లుగా సమాచారం. వీరి అండదండలతోనే ఏటా ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యం అప్పగించడకుండా అమ్ముకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

మిగతా 2

ఏటా లక్ష్యానికి అనుగుణంగా బియ్యం ఇవ్వని మిల్లర్లు



# సీఎంఆర్ దందా



- ఏటా లక్ష్యానికి అనుగుణంగా బియ్యం ఇవ్వని మిల్లర్లు
- పట్టించుకోని సివిల్ సప్లయిస్, రెవెన్యూ శాఖల అధికారులు
- ఉమ్మడి జిల్లాలో పేట్రేగిపోతున్న మిల్లర్ల ఆగడాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పెడుతూ మోసం
- రాష్ట్రాల సరిహద్దులు దాటిస్తూ.. కోట్లు సంపాదిస్తూ..
- రైళ్ల ద్వారా వ్యాగన్లలో తరలుతున్న బియ్యం

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)

రైతుల నుంచి పౌరసరఫరాలశాఖ కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యంతో రైస్ మిల్లర్లు అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అండదండలతో ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం అప్పజెప్పకుండా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్ల సంఘం తరపున ఇదంతా కొనసాగుతున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. అందుకే.. ప్రభుత్వానికి అప్పజెప్పకుండా తమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. వీరికి సివిల్ సప్లయ్ అధికారులు సైతం సహకరిస్తున్నట్లుగా సమాచారం. వీరి అండదండలతోనే ఏటా ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యం అప్పగించడకుండా అమ్ముకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## అధికారుల అండదండలు పుష్కలం

జిల్లాలో ప్రభుత్వం సివిల్ సప్లయిస్ శాఖ ద్వారా రైతుల నుంచి వరిధాన్యాన్ని కొనుగోలు చేసింది. నేరుగా కొనుగోలు కేంద్రాల నుంచి ఆ ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించారు. రైస్ మిల్లర్లు తమకు అందిన ధాన్యానికి క్వింటాలుకు 69 కిలోల చొప్పున బియ్యాన్ని కస్టమ్ మిల్లింగ్ బియ్యంగా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉన్నది. ప్రభుత్వానికి బియ్యం పంపించకుండా ఆ బియ్యాన్ని మార్కెట్‌లో అమ్ముతూ పెట్టుబడి లేని వ్యాపారం చేస్తూ లక్షల్లో దండుకుంటున్నారు. పౌరసరఫరాల శాఖ, రెవెన్యూశాఖ అండదండలు కూడా రైస్ మిల్లర్లకు అందుతుండడంతో కస్టమ్ మిల్లింగ్ బియ్యం దందా ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నది. ప్రభుత్వం ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా, హెచ్చరించినా మిల్లుల నుంచి కస్టమ్ మిల్లింగ్ బియ్యం రాకపోవడంతో నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారు. బియ్యం చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిన రైస్ మిల్లులకు కూడా మళ్లీ కస్టమ్ మిల్లింగ్ కోసం వరిధాన్యం కేటాయించడమే అధికారులకు, మిల్లర్లకు ఉన్న సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తున్నది.

## రూ. కోటిన్నర దండుకున్న మిల్లర్ల సంఘం, మధ్యవర్తులు

ఉమ్మడి జిల్లాలో జమ్మికుంట, పెద్దపల్లి, రామగుండం ఏరియాల్లో రైలు అందుబాటులో ఉంది. దాంతో ఇక్కడి బియ్యాన్ని అక్రమార్కులు యథేచ్ఛగా రైళ్ల ద్వారా తమ తమ సొంత జిల్లాలు, రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రోజువారీగా క్వింటాళ్ల కొద్దీ బియ్యం తరలుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. రైల్వే వ్యాగన్ల ద్వారా రవాణా చేసిన బియ్యం ఏ రైస్ మిల్లుకు చెందింది అన్నది గుర్తించి ఆ రైస్ మిల్లులను తనిఖీ చేస్తే ఈ సీఎంఆర్ బియ్యం అక్రమ దందా వెలుగులోకి వస్తుంది. సివిల్ సప్లయిస్ శాఖ కొనుగోలు చేసిన ధాన్యం మాత్రమే రైస్ మిల్లుల్లో ఉన్నట్లు సమాచారం. ఆ ధాన్యాన్ని మరాడిస్తే వెంటనే బియ్యాన్ని ప్రభుత్వాన్ని పంపించాల్సి ఉంటుంది. అలా చేయకుండా ప్రైవేట్ మార్కెట్‌లో బియ్యం విక్రయించి యేడాదికో, రెండేళ్లకో పలు నోటీసులు అందుకున్న తర్వాత బియ్యం చెల్లిస్తున్నారు. రేషన్ షాపుల్లో పంపిణీ చేసే బియ్యాన్ని కొనుగోలు చేసి వాటినే ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్‌గా చెల్లిస్తున్నారన్న ఆరోపణలు కూడా గతంలో వచ్చాయి. రైస్ మిల్లర్లు నేరుగా రైతుల వద్ద నుంచి వరిధాన్యం కొనుగోలు చేశామని, దానినే బియ్యంగా మార్చి విక్రయిస్తున్నామని చెప్పే అవకాశాలు కూడా ఉన్నాయి. వారి మిల్లుల్లోని ధాన్యం కొనుగోలు రిజిస్టర్‌ను, రైతుల వివరాలను, వారికి చెల్లించిన డబ్బు, చెక్కు వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

## సీఎంఆర్‌తోనే వ్యాపారం

జిల్లాలోని అత్యధిక రైస్ మిల్లుల యజమానులు పెట్టుబడి లేకుండా ప్రభుత్వం ఇచ్చే కస్టమ్ మిల్లింగ్ బియ్యం ద్వారానే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, కస్టమ్ మిల్లింగ్ లేకపోతే సగానికిపైగా మిల్లులు మూతపడతాయనే విషయం కూడా పలుమార్లు చర్చల్లోకి వచ్చింది. కస్టమ్ మిల్లింగ్ బియ్యంతో అక్రమ వ్యాపారులు, మధ్యవర్తులు కోట్లు ఆర్జిస్తుంటే ప్రభుత్వానికి సకాలంలో బియ్యం అందకుండా పోతున్నాయి. ప్రధానంగా హుజూరాబాద్, జమ్మికుంట, జగిత్యాల జిల్లాలో, పెద్దపల్లి జిల్లాల్లో ఈ దందా భారీ ఎత్తున కొనసాగుతున్నట్లుగా సమాచారం. అంతేకాదు.. వీరికి ఊళ్లలో బియ్యం సేకరించే వారు సైతం తోడైనట్లుగా తెలుస్తోంది. గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం సేకరిస్తూ అధిక ధరకు విక్రయిస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అయితే.. వీటి వెనకాల కూడా జిల్లాలోని రైస్ మిల్లర్లే ఉన్నారని ప్రచారం సాగుతోంది.

---

## బెజ్జంకి ఎంఈఓగా యాదవ రెడ్డి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకి మండల ఇన్చార్జి విద్యాధికారిగా ఎంఈఓ సత్తు యాదవ రెడ్డి నియామకం అయ్యారు. ఇప్పటివరకు ఎంఈఓ గా ఉన్న పావని వ్యక్తిగత కారణాలపై సెలవు పై వెళ్లడంతో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని పెద్ద కోడూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సత్తు యాదవ రెడ్డిని, సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. వీరు ప్రస్తుతం ఇన్చార్జి ఎంఈఓ గా సిద్దిపేట జిల్లాలోని తోగుట ,కోహెడ , సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట, చిన్నకోడూర్, హుస్నాబాద్ తో పాటు, బెజ్జంకి మండల ఇన్చార్జి ఎంఈఓ గా బాధ్యతలను అప్పగించారు.

### ఒకే పాఠశాల నుండి ఇరువురికి పదోన్నతి

బెజ్జంకి క్రాసింగ్‌లో గల ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీలుగా పనిచేస్తున్న ఇరువురు ఉపాధ్యాయులకు పదోన్నతి లభించింది. ఇరువురికి బెజ్జంకి మండలంలోనే ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పై వచ్చి ఉన్నారు. క్రాసింగ్ పాఠశాలలో పనిచేస్తున్న సుచరిత గాగిలాపూర్ శ్రీనివాస్ కు, మండల కేంద్రం బెజ్జంకి లో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి రావడం జరిగింది. క్రాసింగ్ పాఠశాలకు బదిలీపైన ఎవరైనా రావాలి ... లేదంటే కొత్త డీఎస్సీ వరకు ఆగాల్సిందే మరి.

---

## ట్రాక్టర్ పైనుంచి పడి పంచాయతీ కార్మికుడి మృతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుడు గసికంటి పోచయ్య (65) గ్రామంలో చెత్త సేకరణలో భాగంగా ట్రాక్టర్ పై వెళ్తుండగా మూలమలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొనడంతో ట్రాక్టర్ పై నుండి జారీ పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడు నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి సిబ్బందితోపాటు గ్రామస్తులు కోరారు.పోచయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



---

## నులి పురుగులను పూర్తిస్థాయిలో నివారించాలి

### జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఒకటి నుండి 19 సంవత్సరాలలో ప్రతి పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు వేసి నులి పురుగులను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రయత్నం చేయాలని జడ్పీ ఛైర్పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతా నగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవానికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కల చక్రపాణి తో కలిసి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆల్బెండొజల్ మాత్రం ఎటువంటి హానీ చేయదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బెండొజల్ మాత్ర వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిస్థాయిలో నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ మాత్రల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, బరువు తగ్గడం, కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చు అని సూచించారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి పిల్లలకి మాత్ర వేసేలా అటు అధికారులు ఇటు తల్లిదండ్రుల చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించాలని సూచించారు. పిల్లలు ఆరుబయట వట్టి కాళ్ళతో ఆడుకోవడం, మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం లాంటి వాటివల్ల నులిపురుగులు తయారవుతాయని అన్నారు. మాత్రలు పిల్లలకు వేయడం వల్ల రక్తహీనతతో బాధపడే అవకాశం ఉండదన్నారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ రజిత, మున్సిపల్ కమిషనర్ లావణ్య, ప్రోగ్రాం ఆఫీసర్ నహీమా, సీపీడీఓ అలేఖ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సుభాష్ రెడ్డి,డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు ఇల్లంతకుంట మండల వైస్ ఎంపిపి సుదగోని శ్రీనాథ్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరముల పిల్లలు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత , పౌష్టికాహార లోపం , బలహీనత , కడుపునొప్పి లక్షణాలు ఉంటాయని అన్నారు. అందుకే ప్రతి ఒక్క చిన్నారి అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం జ్యోతి, ఉపాధ్యాయులు స్వప్న, ఆశా కార్యకర్తలు పద్మ, విజయ, సౌమ్య, అంగన్వాడీ కార్యకర్తలు పద్మశ్రీ, విజయలక్ష్మి, రజిత మరియు చిన్నారులు పాల్గొన్నారు.

### పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చంద్రంపేట ఉన్నత పాఠశాలలో చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు వైద్యాధికారిణి శ్రావణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం, బలహీనత, కడుపునొప్పి లక్షణాలు ఉంటాయని అన్నారు. అందుకే.. ప్రతీ ఒక్క చిన్నారి అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, ఆశ భూలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన గ్రూప్-1 అభ్యర్థులు

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం ప్రిలిమ్స్ నుండి 1:100 చొప్పున ఎంపిక చేసేలా చూడాలని గ్రూప్-1 అభ్యర్థులు గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. నాలుగేళ్లలో మూడు సార్లు గ్రూప్ 1 పరీక్షలను రద్దు చేయడంవల్ల నిరుద్యోగులకు తీవ్ర నష్టం ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 6 నెలలైనా పట్టించుకోవడం లేదని వాపోయారు. గ్రూప్ 1 పోస్టులు అత్యధికంగా ఉండటంవల్ల 1: 50 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేస్తే నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:75 చొప్పున ఎంపిక చేసిన విషయాన్ని తెలిపారు.



గతంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1:100 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే భారీ ఎత్తున ధర్నా చేస్తామని వెల్లడించారు. దీనికి స్పందించిన సంజయ్ మాట్లాడుతూ.. నిరుద్యోగుల డిమాండ్ న్యాయమైనదేనని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేయాలని కోరారు. నిరుద్యోగుల డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# చెంచాగిరి చేయడంలో సునీల్ రావుకు సాటి రారు

**ఆకారపు భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** మేయర్ సునీల్ రావు సమయానుకూలంగా స్వానింగ్ (చెంచాగిరి) చేయడంలో ఆయనకు మించిన వారు లేరని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం ఆయన మేయర్‌కు ఓ లేఖ రాశారు. ఆ లేఖ సారాంశం ఇలా ఉంది. పదేళ్లుగా లేని ప్రేమ.. బండి సంజయ్ మీద వెనువెంటనే కిలోల కొద్దీ కుమ్మరిస్తున్నారు. ఎందుకని? మీకు ఆర్థిక, జీవితాన్ని ప్రసాదించినటువంటి వినోద్‌రావును మర్చిపోయారా? స్మార్ట్ సిటీ సాధించడంలో వినోద్ రావు పాత్ర ఎంతో కొంత ఉన్నదో లేదో అని అనుమానం వచ్చిందా? మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా అధికారులతో మునిసిపల్ సమీక్ష సమావేశం నిర్వహిస్తే నీవు ఎందుకు భుజాలు తడుముకుంటున్నావు? మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర కాబినెట్ మంత్రిగా మూడు జిల్లాలకు ఆఫీసియల్ గా సంబంధించిన



మంత్రి హోదాలో మునిసిపల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తే నీకెందుకు వెన్నులో వణుకు పుట్టింది. కరీంనగర్ ప్రజలపై ఎనలేని ప్రేమ ఉంది కాబట్టే కళ్ల ముందు నిధులు దుర్వినియోగం అవుతావుంటే ముందుగా అధికారులతో మాత్రమే సమీక్ష జరిపినారు! ఎంతోమంది స్మార్ట్ సిటీలో నిధులపై విచారణ జరపాలని అనేక అవినీతి అక్రమాలు నాణ్యత లోపాలు ఉన్నాయని ఫిర్యాదులు వస్తే మంత్రిగా వారు ప్రప్రథమముగా అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలుసుకో!! ఈ ఐదు ఏళ్ల కాలంలో గౌరవ మేయర్ గా ఈ పిర్యాదులకు బాధ్యత వహించగలరా? ఈ ఐదు ఏళ్ల కాలంలో స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవక తవకలను కరీంనగర్ లో ఎవరిని అడిగిన చెపుతారు!! ఈ అధికారులో విచారణ లో కొన్ని నిజాలు నిగ్గు తెల్చిన తరువాత తద్వారా మేయర్ గా గౌరవంగా మిమ్మల్ని ఆహ్వానించి జరిగిన అవక తవకలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మీతోని నేరుగా సమాధానాలు చెప్పించే పనిలో ఉన్నారు. అప్పటిదాకా ఓపికగా ఉండండి. ఇక బండి సంజయ్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా జిల్లా నుండి కాబినెట్ చోటు సంపాదిచ్చినందుకు మంత్రితో సహా పార్టీలకతీతంగా అభినందనలు తెలిపినారు! విద్యాసాగర్ రావు తర్వాత మళ్ళీ జిల్లాకు కేంద్రంలో చోటుదక్కింది. కేంద్ర నిధులు తెచ్చి జిల్లాను అభివృద్ధి చేస్తామంటే అందరికి సంతోషమే కదా. ఇప్పటికిఇప్పుడు బండి సంజయ్ నిధుల విషయంలో సహకరించండి, అనే నీ అవకాశ ధోరణి ప్రజలు గమనిస్తున్నారు అని గుర్తు పెట్టుకో అని అందులో పేర్కొన్నారు.

## ప్రజా అవసరాలు తీర్చడంలో
# ప్రభుత్వం వైఫల్యం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలు తీర్చడంలో వైఫల్యం చెందిందని, మాటలతో మభ్య పెట్టడమే తప్ప చేసిన అభివృద్ధి ఏది లేదని, జాతీయ మాల మహానాడు రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ ఎలుక దేవయ్య ధ్వజమెత్తారు. ఆయన గురువారం బెజ్జంకిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందించడంలో, 24 గంటల కరెంటును సరఫరా చేయడంలో, రైతు భరోసాను కల్పించడంలో వైఫల్యం చెందిందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరపకుండా ప్రత్యేక అధికారుల పాలనను ప్రవేశపెట్టి, సౌకర్యాలకు కల్పనలో విఫలం చెందిందన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీల గౌరవ వేతనం కూడా చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు.



## కట్టెల లోడ్‌తో వెళ్తున్న వ్యాన్ బోల్తా

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** పరిమితికి మించి కట్టెలను లోడ్ చేసుకున్న వ్యాను బెజ్జంకి మండలంలోని రాజీవ్ రహదారిపై అధిపతి అదుపు తప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామం నుండి టీఎస్ 36 టి 3923 నంబర్ గల అశోక్ లేలాండ్ వ్యాన్ కట్టెల లోడ్డుతో సిద్దిపేట్ వెళ్తోంది. అందులో పరిమితికి మించి కట్టెలను లోడ్ చేయడం వల్ల అదుపుతప్పి రాజీవ్ రహదారి పై బోల్తా పడింది. ఈ ఘటనలో ప్రాణహాని జరగకపో వడంతో పెను ప్రమాదం తప్పిందని పలువురు తెలిపారు.

# వితంతువుల దినోత్సవం ర్యాలీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం పురస్కరించుకొని బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లిలో బాలవికాస సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏటా జూన్ 23వ తేదీన అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం జరుపుకుంటారని, వారిని సమాజంలో చిన్నచూపు చూడరాదని పలువురు కోరారు. అనంతరం గ్రామంలో పలువురు మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సమితి మహిళా సభ్యులు సుజాత పలువురు మహిళలు పాల్గొన్నారు.



# మేయర్‌పై కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఫైర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు నగరంలోని ప్రెస్ భవన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నగర మేయర్ అభద్రత భావంతో పదవి గండం తప్పించుకోవడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై ఉద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. 'గతంలో బండి సంజయ్ వల్ల నగరానికి ఒక్క పైసా లాభం లేదని కేవలం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ వల్లనే నగరంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పిన మేయర్ సునీల్ రావు నేడు అవినీతి ఆరోపణలనుండి తప్పించుకోవడానికి బిజెపి తీర్థం పుచ్చుకునే ఆలోచనతోనే బిజెపి పార్టీని కేంద్రమంత్రి బండి సంజయ్ ని పొగుడుతున్నారు. మేయర్ సునీల్ రావు అవినీతి చిట్టా సిద్ధమైంది అతి



త్వరలోనే నగర ప్రజలందరికీ కరపత్రాల రూపంలో ఇంటింటికి చేరవేయడానికి అవినీతి పత్రాలు సిద్ధం చేస్తున్నాం తీగల వంతెన, స్మార్ట్ సిటీ పనుల్లో కాకుండా భూ కబ్జాలో కూడా నగర మేయర్ సునీల్ రావు హస్తం తప్పకుండా ఉంది, సొంత బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు చేసిన ఆరోపణలే ఇందుకు నిదర్శనం. మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్స్ లో సొంత పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ ను కాదని బండి సంజయ్ కి సపోర్ట్ చేసి రెండు రోజులుగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినారని సాక్షాత్తు కార్పొరేటర్లు గుసగుసలాడుతున్నారు... రాష్ట్ర మంత్రిగా పొన్నం ప్రభాకర్ గారు ఎక్కడి సమీక్ష సమావేశంలోనైనా సరే పాల్గొనే హక్కు రాజ్యాంగం కల్పించింది, సునీల్ రావు మాటలు రాజ్యాంగాన్ని పరిహాసం చేసే విధంగా ఉన్నాయి, అసలు సునీల్ రావుకు నగరానికి సంబంధమే లేదు బ్రతకడానికి వచ్చి పొన్నం ప్రభాకర్ గారు ఎంపీగా ఉన్నప్పుడు పార్టీ పదవుల కోసం ఆయన ఇంటి చుట్టూ నువ్వు ప్రదర్శనలు చేసిన మాట వాస్తవం కాదా..? ఆయన దయతోనే కాంగ్రెస్ పార్టీలో పిసిసి కార్యదర్శి, కార్పొరేటర్ వరకు ఎదిగింది నిజం కాదా..?' అని నిలదీశారు. 'మేయర్ సునీల్ రావుకు ముందు ముందు చూపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.. బిడ్డ సునీల్ రావు ఖబర్దార్ ఊసర వెల్లి కన్నా వేగంగా పార్టీలు మార్చే ఘనుడివి నువ్వు. నువ్వు మేయర్ అయిన తర్వాత చేసినటువంటి అభివృద్ధి పై చర్చించడానికి మేమంతా సిద్ధం.. కరీంనగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తి పొన్నం ప్రభాకర్, గతంలో ఎంపీగా ఉన్నప్పుడు అనేక నిధులు తీసుకొస్తే ఆ అభివృద్ధి తప్ప ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏమీ లేదు, పొన్నం ప్రభాకర్ గారిని విమర్శించే స్థాయి నీకు లేదు అతి త్వరలోనే నీ పదవి ఊడుతుంది' అని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణోతు శ్రావణ్ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు సాయిరి దేవన్న, ప్రధాన కార్యదర్శి వరహాల చారి పాల్గొన్నారు.



## సక్సెస్ లేకున్నా.. తగ్గేదేలే..

అలవైకుంఠపురం చిత్రం తర్వాత మళ్లీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది అందాల తార పూజా హెగ్డే. రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్ వంటి భారీ చిత్రాల్లో నటించినప్పటికీ ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి. బాలీవుడ్‌లో నటించిన సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్లు కష్టమని అంతా భావించిన తరుణంలో తమిళంలో మంచి ఆఫర్‌ను కొట్టేసిందీ చిన్నది. సూర్య హీరోగా తెరకెక్కుతున్న చిత్రంలో పూజా సెలక్ట్ అయింది. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలే నెలకొన్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాకు పూజా భారీ రెమ్యునరేషన్ కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏకంగా నాలుగు కోట్లు తీసుకుంటున్నట్లు టాక్.

